
మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
బుధవారం | 18 | మార్చి | 2026 | పేజీలు : 12


2వ పేజీలో

## అక్షయ పాత్ర ఫౌండేషన్‌కు 5 బిలియన్ భోజనాల మహత్తర మైలురాయి




2వ పేజీలో

### స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనకై
# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

- నైపుణ్య యాప్ వినియోగం పై యువతకు అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్ణయాల అమలుపై అధికారులకు దిశా నిర్దేశం : జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్


13వ పేజీలో

## రైతన్న వద్దకే ప్రభుత్వం.. లాభసాటి వ్యవసాయమే లక్ష్యం

ఎన్టీఆర్ జిల్లాలో రైతన్న. మీకోసం కార్యక్రమంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు


13వ పేజీలో

## నూకాలమ్మ అమ్మవారి కొత్త అమావాస్య జాతర

వేసవి దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం పటిష్ట బందోబస్తు


13వ పేజీలో

## అల్లూరి పార్క్ ప్రారంభించిన మంత్రి నారాయణ,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా



# పూర్తికాని పాఠశాల భవనం!

- నిలిచిన భవనంలోనే విద్య బోధన
- అయినా స్పందించని అధికారులు

చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు

2వ పేజీలో



# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

ఒకటి తరువాయి

అనకాపల్లి , మార్చి 17 ( మనం న్యూస్ ) : స్వర్ణాంధ్ర 2047 సాధనలో భాగంగా నిర్ణయించిన పది సూత్రాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కార్యాచరణ చేపట్టి రాష్ట్రంలో జిల్లాను అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలిచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల అమలుపై జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా 2026 మార్చి 5న రాష్ట్ర ముఖ్యమంత్రితో జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై జరిగిన రివ్యూ సమావేశానికి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేసారు. అనంతరం ఈనెల 11 మరియు 12 తేదీలలో అమరావతి సచివాలయంలో రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్లో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ప్రతి కుటుంబానికి బేసిక్ ఫ్యామిలీ ఎమెనిటీస్ అందేలా చూడడంతో పాటు కమ్యూనిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు కనెక్టివిటీ పెంచడం, డ్రైనేజ్ నెట్‌వర్క్ మెరుగుపరచడం, స్ట్రీట్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద తయారీ (వేస్ట్ టు వెల్త్) కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని చెప్పారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజా సేవల నాణ్యత పెంపు, ప్రభుత్వ ప్రధాన పథకాల అమలు, వాట్సాప్ గవర్నెన్స్ పై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్గదర్శి– బంగారు కుటుంబం పథకం కింద ఫ్యామిలీ కార్డు ద్వారా కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల ప్రభుత్వ సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మరింత నాణ్యతతో అమలు చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత పెంచాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నైపుణ్య యాప్ వినియోగం పై యువతకు అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేసి, యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల నియంత్రణపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మండల, వార్డు, గ్రామ స్థాయిలో ఎక్కడా మంచినీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జలధార స్కీమ్ జిల్లాలో అమలు చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రిజర్వాయర్ ఫిల్లింగ్ , వాటర్ హార్వెస్టింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, వార్డులలో ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛంధ సంస్థల సహకారంతో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పి.ఎం సూర్యఘర్, పి.ఎం కుసుమ్ పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లాను మరింత మెరుగు పర్చాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో రైతు బజారు ఏర్పాటు చేయాలని ఎడి మార్కెటింగ్ ను కలెక్టర్ ఆదేశించారు. స్మార్ట్ కిచెన్ ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై అధికారులకు పలు సూచనలు చేసారు. ముందుగా రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న జిల్లాలలో మన జిల్లా మూడవ స్థానంలో నిలిచిందని అందుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ని జిల్లా అధికారుల సంఘం తరపున మరియు రెవెన్యూ అధికారుల సంఘం ఘనంగా సన్మానించారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, సిపిఒ రామారావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పూర్తికాని పాఠశాల భవనం!

ఒకటి తరువాయి

పెదబయలు , మార్చి 17 ( మనం న్యూస్ ) : గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్న అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల అలసత్వం వెరసి క్షేత్రస్థాయిలో గిరిజన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారుతుందనక తప్పదు. భవనం ఉపాధ్యాయుడు ఉన్నచోట విద్యార్థులు లేక కొన్ని చోట్ల పాఠశాలలు మూత పడుతుంటే. కొన్నిచోట్ల విద్యార్థులు పూర్తిస్థాయిలో ఉన్నప్పటికీ పాఠశాల భవనం లేక షెడ్లు, పాకల్లో ఇతర నివాస గృహాల్లో విద్యా బోధన చేయాల్సిన దుస్థితి నెలకొంది. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలంలోని గిన్నెలకోట పంచాయతీ పెద పాడు గ్రామంలో గల మండల ప్రాథమిక పాఠశాలలో సుమారు 26 మంది గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం చేస్తున్నారు. కానీ వీరికి పాఠశాల భవనం పూర్తికాక పాటలు నేర్చుకోవడానికి పిల్లలు, పాఠాలు చెప్పడానికి ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నటువంటి ఘటన పెదపాడు గ్రామంలో చోటుచేసుకుంది. నాడు నేడు పథకం లో పాఠశాల మంజూరు కావడం జరిగింది. కానీ పాఠశాల భవనం కట్టడానికి ప్రారంభించి అటు ఇటు కాకుండా కనీసం పిల్లలు కూర్చోవడానికి కూడా వీలు లేకుండా మధ్యలోనే భవనం వదిలివేయటం వలన పిల్లలు చదువుకు దూరమ వుతున్న పరిస్థితి నెలకొంది. కనీసం పిల్లలు కూర్చోవాలి అనుకున్న చిప్స్ రాళ్లు కింద ఉండటం వలన కూర్చోవడానికి కూడా వీలు కానటువంటి పరిస్థితి. అలాగే ఎండాకాలంలో ఎండ పిల్లల మీదనే పడటం , వర్షాకాలంలో వర్షం పడేట టువంటి పరిస్థితి.ఇదే సమస్య కాకుండా ఈ పెదపాడు గ్రామంలో వర్షాకాలంలో నాలుగు



నెలలపాటు పాఠశాల మూతబడి ఉండేటటు వంటి దుస్థితి ఏర్పడుతుంది. వీరికి రహదారి సౌకర్యం లేక ప్రధానం గా వర్షాకాలంలో పాఠశాలకు ఉపాధ్యా యుడు రావాలి అంటే ఒక వాగు దాటుతూ రావలసినటువంటి పరిస్థితి గ్రామంలో బాగో లేకపోయినా లేదా నిత్యావసర సరుకులు తెచ్చుకోవడానికి గాని పండించిన పంటలు బజారుకు తీసుకువెలి అమ్మాలన్నగాని గర్భిణీ లకు హాస్పటల్ కి తీసుకువెళ్లాలన్నా వెళ్లలేనటువంటి పరిస్థితి ఇక్కడే ఏర్పడింది. గ్రామస్తులు బాగోలేక చాలామంది సరైన సమయంలో ఆస్పత్రికి వెళ్లలేక మరణించిన సంఘటనలు లేకపోలేదు. ఈ గ్రామాన్ని అధికారులు వెంటనే పర్యవేక్షించి పిల్లలు చదువుకోవడానికి పాఠశాల భవనం, రహదారి, బ్రిడ్జి పూర్తి చేయాలని గ్రామ ప్రజలు గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమానికైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు చంటిబాబు, నాగరాజు, మాధవరావు, గ్రామ ప్రజలు వినాయకరావు, అంజి రావు, అప్పలనాయుడు, చిన్నమ్మి, బొంజునాయుడు, హరి, పాల్గొన్నారు.



# అక్షయ పాత్ర ఫౌండేషన్‌కు 5 బిలియన్ భోజనాల మహత్తర మైలురాయి

ఒకటి తరువాయి

విశాఖపట్నం ( ఉత్తరాంధ్ర రీజనల్ బ్యూరో , మనం న్యూస్ ) మార్చి 17 : ఆనందపురం మండలం గంభీరం వద్దగల అక్షయ పాత్ర ఫౌండేషన్ తన 25 సంవత్సరాల సేవా ప్రయాణంలో భాగంగా 5 బిలియన్ భోజనాల పంపిణీ అనే గొప్ప మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీ లోని రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో ఘన కార్యక్రమం నిర్వహించగా, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ముఖ్య అతిథిగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షయ పాత్ర విశాఖపట్నం జోన్ అధ్యక్షుడు డాక్టర్ నిష్కించిన భక్త దాసు స్వయంగా పాల్గొన్నారు. ఆయన పరిధిలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల్లో ఫౌండేషన్ సేవలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. విశాఖపట్నంలో 2008లో కేవలం 7 పాఠశాలలతో ప్రారంభమైన అక్షయ పాత్ర సేవలు నేడు రెండు ఆధునిక వంటశాలల ద్వారా 331 పాఠశాలలకు చెందిన సుమారు 47 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ పోషకాహారం అందించే స్థాయికి ఎది గాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కార్యక్రమం విజయ వంతంగాకొనసాగుతోంది. దేశవ్యాప్తంగా అక్షయ పాత్ర ఫౌండేషన్ 16 రాష్ట్రాలు,3 కేంద్రపాలిత ప్రాంతాల్లో 78 కేంద్రాల ద్వారా రోజుకు 2.35 మిలియన్ల మంది విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం అందిస్తోంది. 2030 నాటికి రోజుకు 3 మిలియన్ల మందికి భోజనం అందించాలనే లక్ష్యంతో సేవలను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మ మాట్లాడుతూ, 25 సంవత్సరా లుగా ఒక్కరోజు కూడా విరామం లేకుండా భోజనం అందించడం గొప్ప విషయం అని ప్రశంసించారు. పిల్లల ఆకలి నివారణతో పాటు వారి విద్యాభివృద్ధికి అక్షయ పాత్ర చేస్తున్న సేవలు దేశ భవిష్యత్తుకు బలమైన



పునాది వేస్తున్నాయని తెలిపారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ, అక్షయ పాత్ర కార్యక్రమం నేడు జాతీయ స్థాయిలో ప్రజా ఉ ద్యమంగా మారిందని, లక్షలాది మంది పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా విద్యా రంగానికి మేలుచేస్తోందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం పోషణ పథకంలో కీలక భాగస్వామిగా అక్షయ పాత్ర ఫౌండేషన్ నిలిచి, నాణ్యత, పరిశుభ్రత, సాంకేతికతతో కూడిన సేవల ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఆకలితో ఏ ఒక్క బాలుడు చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ సంస్థ, ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నడిచే పాఠశాల మధ్యాహ్న భోజన కార్యక్రమంగా ఎదిగి సమాజ సేవలో విశిష్ట స్థానం సంపాదించింది.

# 87వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**గాజువాక , మార్చి 17 ( మనం న్యూస్ ) :** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో సుమారు 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డు బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తిరుమల నగర్ లో సీసీ కాలువ, అప్పికొండలో సీసీ రోడ్ సీసీ కాలువ మరియు లక్ష్మీపురం లో హాట్ మిక్స్ రోడ్డు అభివృద్ధి కొరకు సుమారు 50 లక్షల జీవీఎంసీ నిధులు మంజూరు చేయించామని పనులు పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, రాష్ట్ర కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు, టిడిపి సెక్రెటరీ బొట్టా ప్రకాష్, బెల్లంకొండ రాజన్ రాజు, కాంగ్రెస్ గుల శ్రీనివాస్ నాయుడు, మల్లా రాము , జాన్ రమేష్, కళ్యాణ్ చెక్రవర్తి,పోతల కృష్ణ,మధు, గుప్త, శ్రీను, వేణు ,తిరుమలనగర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 18 రాత్రి తుంగలం రైల్వే గేటు రోడ్డు మూసివేత

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 17 :** ఈనెల 18 రాత్రి తుంగలం రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్ రోడ్డు మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. విశాఖపట్నం రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రాజీవ్ కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు ఆటోనగర్ లో ఉన్న వడ్లపూడి - తుంగ్లాం ఎస్ పి-5 లెవెల్ క్రాసింగ్ గేట్ వద్ద ఉన్న రోడ్డును రోడ్డు వినియోగదారులకు ఈనెల 18. రాత్రి 10.00 గంటల నుండి త 19.03.2026 ఉదయం 6.00 గంటల వరకు మూసివేస్తారు. వడ్లపూడి నుండి స్టీల్ ప్లాంట్ గేట్ జంక్షన్ కాబిన్ మధ్య 3వ మరియు 4వ రైల్వే లైన్ వేయడానికి భూమి పనుల కోసం మూసి వేయడం జరుగుతున్నదనీ, వడ్లపూడి నుండి స్టీల్ ప్లాంట్ 3వ ఒ 4వ లైన్ రైల్వే ప్రాజెక్ట్ పనులకు సంబంధించి ఈ నిర్మాణం జరుగుతుందనీ. ఈ విషయంలో ఆటోనగర్ మీదుగా గాజువాక నుండి వడ్లపూడి అలాగే వడ్లపూడి నుండి గాజువాక వెళ్లే వాహనదారులు గమనించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లవలసినదిగా కోరారు. వాహనదారులతోపాటు ట్రాఫిక్ అధికారులతో సహకరించండి షేక్ హుస్సేన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, గాజువాక ట్రాఫిక్. సహకరించాలని ఆయన కోరారు.

# రెండవ రోజు కొనసాగిన రైతన్న మీ కోసం



**అనకాపల్లి చీడికాడ , మార్చి 17 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల సద్వినియోగపరుచుకోవాలనీ ఎమ్మెల్యే అన్నారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం లోని చీడికాడ మండలంలో రెండవ రోజు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు .ముఖ్యమంత్రి లేఖను ప్రతి రైతు కుటుంబానికి అందించి వారికి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ నగదు లబ్ధి పొందినది లేనిది అడిగి తెలుసుకొన్నారు.ముఖ్యమంత్రి పంచ సూత్రాలైనటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు గురించి వివరించారు.రానున్న రోజుల్లో వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు పిఎండిఎస్ సాగు విధానాన్ని ప్రతి రైతు అవలంబించాలని సూచించడం జరిగింది. మార్కెట్లో డిమాండ్ ఉన్నటువంటి పంటలను రైతులు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయం మరియు అనుబంధ రంగ శాఖల గ్రామస్థాయి అధికారులు ప్రతి రైతు కుటుంబాన్ని సందర్శించి రానున్న ఖరీఫ్ కు సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. వ్యవసాయ అధికారిని ఏ కృష్ణవేణి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సకాలంలో స్పందించి ప్రాణాలు నిలిపిన కానిస్టేబుల్ సురేష్




**విజయనగరం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 17 :** విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో కానిస్టేబులుగా పని చేస్తున్న ఎరుబోతు సురేష్ కుమార్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి చేర్చి, చికిత్స అందించి, ప్రాణాలు నిలిపారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. సకాలంలో స్పందించిన కానిస్టేబుల్ ఎరుబోతు సురేష్ కుమార్ ను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రం, ప్రోత్సాహక నగదు బహుమతిని అందించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో కానిస్టేబుల్ గా ఎరుబోతు సురేష్ కుమార్ పని చేస్తున్నారని, మార్చి 16న రాత్రి విధులు నిర్వహించేందుకు గాను నెల్లిమర్ల మండలం జరజాపుపేట నుండి రాత్రి 8గంటల సమయంలో విజయనగరం వస్తూ, ఊటగెడ్డ డౌన్ లో ఒక వ్యక్తి ప్రమాదానికి గురై, తలకు తీవ్ర గాయమై, వెల్లకిలా అపస్మారక స్థితిలో పడి ఉండడం గుర్తించాడన్నారు. వెంటనే, అతని జేబులోని ఐడి కార్డును చూసి అతడి పేరు గోపాల్ సింగ్ గా గుర్తించి, కొద్దిసేపు సపర్యలు చేసి, స్పృహ రాకపోవడంతో అటుగా వెళ్ళుతున్న కారును ఆపి, దగ్గరలో ఉన్న మిమ్స్ ఆసుపత్రికి తరలించి, ప్రాథమిక చికిత్స అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. అనంతరం, అతడి వేలి ముద్ర ఆధారంతో మొబైల్ ఫోను అన్ లాక్ చేసి, సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించడంతో, వారు ఆసుపత్రికి చేరుకోగా, వారికి అతడి మనీ పర్సు, ఇతర వస్తువులు, మొబైల్ ఫోను అప్పగించారన్నారు. కానిస్టేబుల్ ఎరుబోతు సురేష్ కుమార్ సకాలంలో స్పందించి, గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించడంతో గోపాల్ సింగ్ ప్రాణాలు నిలిచాయని ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం గోపాల్ సింగ్ తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతున్నారని, అతడి కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ కానిస్టేబుల్ ఎరుబోతు సురేష్ కుమార్ ను తన కార్యాలయానికి పిలిపించి, అభినందించి, ప్రశంసా పత్రం, ప్రోత్సాహక నగదు బహుమతిని అందించారు.

# అట్టహాసంగా గంటా దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు హాజరైన ప్రముఖులు



**ఆనందపురం, మార్చి 17 ( మనం న్యూస్ ):** భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు - శారదల 40 వ పెళ్లి రోజు ఆనందోత్సాహాల మధ్య భోగాపురం సన్ రే రిసార్ట్స్ లో మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగు రాష్ట్రాల నుంచి అనేకమంది ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నాలుగు దశాబ్దాల ప్రేమకు ప్రతీకగా వీరి 40 వ పెళ్లి రోజును కుమారుడు రవితేజ, కోడలు శరణి.. కుమార్తె పూజిత, అల్లుడు ప్రశాంత్ లు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్ధంగా వివాహ క్రతువును దగ్గరుండి నడిపించారు. 40 ఏళ్ల క్రితం ఇదేరోజున గంటా శ్రీనివాసరావు, శారదలు ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. సోమవారం పసుపు దంచడంతో పెళ్లి సందడి మొదలు కాగా, బంధువులు, స్నేహితుల నడుమ.. ప్రముఖ సినీ గాయకుడు ధనుంజయ్ నేతృత్వంలో సంగీత్.. తర్వాత మెహందీ జరిగింది. మంగళవారం హిందూ సంప్రదాయం ప్రకారం వివాహ మహోత్సవాన్ని జరిపించారు. ఉదయం 11.11 గంటల ముహూర్తానికి తాళి కట్టిన అనంతరం దండలను మార్చుకున్నారు. గంటా వియ్యంకులైన మున్సిపల్ మంత్రి పి. నారాయణ, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులుతో పాటు డిప్యూటీ స్పీకర్ కె.రఘురామ కృష్ణంరాజు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, సుజనా చౌదరి, ప్రత్తిపాటి పుల్లారావు, కొండ్రు మురళీ మోహన్, విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ మాధవ్, పాతూరి నాగభూషణం, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, ఉడా మాజీ చైర్మన్ ఎస్.ఎ. రెహ్మాన్, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, సినీ నటులు శ్రీకాంత్, అశోక్ కుమార్, ప్రకృతి అధినేత అంజిబాబు తదితరులు హాజరయ్యారు.

# కూటమి ప్రభుత్వంలోనే రైతన్నలకు న్యాయం

## - రైతన్న మీకోసం కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్



**ముంచంగి పుట్టు , మార్చి 17 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు మండలం జోలాపుట్ పంచాయతీ మంజాపుట్ గ్రామంలో రైతన్న మీ కోసం వారోత్సవ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలకు అండగా నిలిచింది కూటమి ప్రభుత్వం మాత్రమేనని ఈనెల 13 న రైతుల ఖాతాలోకి మూడో విడత అన్నదాత సుఖీభవ, 22వ విడత పిఎంకె కిసాన్ సాయం విడుదల చేసిన సందర్భంగా రైతన్న మీకోసం వారోత్సవాలను మంగళవారం నిర్వహించారన్నారు.ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు జరిగిన మేలును వివరించారు. ఈ సందర్భంగా రైతులు తెలియజేసిన సమస్యలను వింటూ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ , నరేంద్ర మోడీ రైతులకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పిన మాటకు చెప్పినట్టుగా మూడు విడతల్లో అందజేశారన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న రైతన్నల కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థిక సహకారం అందించినట్లు పేర్కొన్నారు. రెండు విడతల్లో రూ.14000 మూడోదఫాలో రూ. 6000 మొత్తం రూ.20,000 రైతన్నల ఖాతాలో జమ చేశామన్నారు. ఎవరికైనా సాంకేతిక సమస్యల కారణంగా వారి ఖాతాలో డబ్బులు జమ కాకపోతే రెండు మూడు రోజుల్లో వారికి కూడా జమ అయ్యే అవకాశం ఉందని చెప్పారు. గిరిజన రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉపకార్యదర్శి జి ప్రహ్లాద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్ ఇందోర్, బూత్ ఇంచార్జ్ ఎస్ స్వామి,గ్రామస్తులు జి భగవాన్, కె దనేష్,బి శ్యామ్,కె సురేష్, ఎస్ నీలంబరం, జి రామమూర్తి, జి ముకుంద్ జి రోయిల, కె రోయిల ఎస్ సువర్ణ,కె కాసులమ్మ, ఉద్యానవన శాఖ అధికారి పాల్గొన్నారు.

# సమయపాలన లేక గిరిజనులకు ఇబ్బందులు

## - నర్సీపట్నం డిపోపై చర్యలు కోరిన మాజీ సర్పంచ్



**గూడెంకొత్తవీధి , మార్చి 17 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకేవీధి మండలంలోని గిరిజన ప్రాంతాల్లో నర్సీపట్నం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దారకొండ మాజీ సర్పంచ్ యేసువరరాజు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం నుంచి చింతపల్లి, జీకేవీధి మీదుగా దారకొండ, గుమ్మిరేవుల ప్రాంతాలకు నడిచే బస్సులు ప్రభుత్వం నిర్ణయించి న సమయానికి కాకుండా సిబ్బంది స్వేచ్ఛగా నడుపుతున్నారని ఆరోపించారు. అనుకున్న సమయానికి ముందే బస్సులు వెళ్లిపోవడంతో ప్రయాణికులు బస్సులు అందుకోలేక గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆసుపత్రులకు వెళ్లే రోగులు సమయానికి చేరుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అత్యవసర పనుల కోసం వెళ్లాల్సిన వారు కూడా రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో బస్సుల సంఖ్య తక్కువగా ఉండగా, ఈ విధమైన నిర్లక్ష్యం ప్రజల సమస్యలను మరింత పెంచుతోందని విమర్శించారు.కాబట్టి సంబంధిత ఆర్టీసీ సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకొని, బస్సులు నిర్ణయించిన సమయానికి నడిచేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు.

# జిల్లా లో ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి

## - పి4 లో రాష్ట్ర స్థాయి అవార్డు కొరకు విజయ వంతమైన మార్గదర్శి, -బంగారు కుటుంబాలను గుర్తించాలి: జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు , మార్చి 17 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో అమలవుతున్న జల్ జీవన్ మిషన్ పనులను వేగవంతం చేసి గ్రామాలకు త్రాగు నీరు అందించాలని, వేసవి లో త్రాగునీరు సరఫరాకి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలనీ అధికారులను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల అధికారులతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, త్రాగునీరు సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలనీ, గ్రామ సచివాలయాలలో కమ్యూనిటీ బేస్డ్ మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఇంకుడు గుంతలు,పిల్లలకు మ్యాజిక్ డ్రెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. భవన నిర్మాణ పనులకు అవసరమైన ముడి సరుకు మన ప్రాంత క్వారీలలో లభ్యమయ్యే విధముగా క్వారీలకు అనుమతి పత్రాలు మంజూరు చేయాలన్నారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా పథకం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యం శిక్షణలను ఇప్పించాలన్నారు. ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకంలో రిజిస్ట్రేషన్ ల సంఖ్య పెంచి, నైపుణ్య శిక్షణలను ఇప్పించి ఉ పాధి కల్పించే విధముగా రుణాలు మంజూరు చేయాలన్నారు . ప్రతి మండలంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుచేసే విధముగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జిల్లాలో సూక్ష్మ , చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాట్లను వేగవంతం చేయాలి. పీఎంఈజిపి ద్వారా నిరుద్యోగ, యువతీ, యువకులకు శిక్షణలు ఇప్పించి ఉపాధి,భృతి కల్పించాలన్నారు. పీయం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించుటకు సిబ్బంది క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం కల్పించుటకు సదస్సులు నిర్వహించాలన్నారు. పి4 పథకంలో భాగంగా మార్గదర్శి లు బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారి సామాజిక, ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా వారిని ప్రోత్సహించాలన్నారు.వీటి ద్వారా అభివృద్ధికి సహకరించిన,విజయవంతమైన విజయగాధలను సేకరించి కేస్ స్టడీస్ రూపంలో తయారు చేసి మండల కేంద్రాలకు ఏప్రిల్ నెల ఎనిమిది లోపు, జిల్లా కేంద్రాలకు 10 లోపు పంపించిన యెడల మంచి ఫలితం ఇచ్చిన విజయ వంతమైన కేస్ స్టడీ ని పి4 పథకం ఏర్పటై ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే రాష్ట్ర స్థాయి అవార్డు కి పంపించడం జరుగుతుందన్నారు. మండలం స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతి కొరకు కీపెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ తో వారంలో ఒక రోజు మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారకు వేదికలో వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రణాళికలు తయారు చేసుకుని, ఐవిఆర్ఎస్ కాల్స్ లో జిల్లా సంతృప్తి స్థాయిని పెంచాలన్నారు. అరకు, పాడేరు మండలాల్లో



మార్గదర్శకులు ఎక్కువ బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే విధంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, అరకు ప్లాటెడ్ కాంప్లెక్స్ , చింతపల్లి, ఏటుపల్లి లలో ఎంఎస్ఎంఈ పార్క్ ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, పూర్తి అయిన పార్క్ లలో వ్యాపారాలు ప్రారంభించే దిశగా స్థానిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా మూడు ఐటిడిఏ ల పరిధిలో పెద్ద ఎత్తున జాబ్ మేళాలు నిర్వహించి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. జిల్లాలో ఉ న్న అన్ని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో, ప్రభుత్వ పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశు భ్రతకు, అలాగే అధిక ప్రాధాన్యతనిస్తూ నీరు, పిల్లలకు అందించే ఆహారం కలుషితం కాకుండా నాణ్యతా పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ ఇంచార్జ్ పివో ఎమ్. వెంకటేశ్వర్లు , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద్, జడ్ పి సీఈఓ నారాయణ మూర్తి, జిల్లా పంచాయతీ అధికారి పి. చంద్ర శేఖర్, డిఆర్డిఏ పిడీ వి. మురళి, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ బి. వి. వి.నాగేశ్వరరావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్. వి. రమణా రావు, డిఎల్ పిఓ పిఎస్ కుమార్, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి బాబు నాయక్, ఏ పిఈ పి డి సి ఎల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. ఎన్. ప్రసాద్ , జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి ఎమ్. ఆనంద్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ రాజు,మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో ప్రతిభ కనబరిస్తే ప్రోత్సాహకాలు : విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్






**విజయనగరం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 17 :** విధి నిర్వహణలో ప్రతిభ ఘనపరిచిన 31 మంది సిబ్బందికి ఎస్పీ అభినందిస్తూ ప్రోత్సాహకాలు అందజేశారు. విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హటరీదాల్లో పని చేస్తూ, విధి నిర్వహణలో ప్రతిభ కనబరుస్తూ, ప్రజల ఆస్తులను, రహదారి ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుటలోను, చోరీలు, హిట్ అండ్ రన్ కేసులను చేధించుటలోను, పోయిన ప్రాపర్టీని రికవరీ చేయుటలోను, దొంగలను అరెస్టు చేయుటలోను, బందోబస్తు నిర్వహణలోను, నేరాల నియంత్రించుటలోను క్రియాశీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జిల్లా పోలీసు కార్యాలయంలో అభినందించి, వారి సేవలను ప్రశంసించి, ప్రోత్సాహక నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను ప్రధానం చేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - క్రింది స్థాయి పోలీసు సిబ్బందిని ప్రోత్సహిస్తే మరింత మంచి ఫలితాలు వస్తాయని భావించి వివిధ కేసుల్లో క్రియాశీలకంగా వని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా కేంద్రానికి పిలిపించి, వారితో కాసేపు ముచ్చటించి, నేరాల చేధనలో వారి పాత్ర గురించి అడిగి తెలుసుకొని, వారిని అభినందించి, మిగిలిన పోలీసు సిబ్బందిలో చైతన్యాన్ని తీసుకొని వచ్చేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా పని చేసే పోలీసు సిబ్బందిని ఎస్పీ స్థాయి అధికారి గుర్తించి, ప్రోత్సహిస్తే, వారిని చూచి, మిగిలిన పోలీసు సిబ్బంది కూడా స్ఫూర్తి పొందుతారన్నారు.

పోలీసుల విధి నిర్వహణలో ఎంతో వ్యయ ప్రయాసలు ఉంటాయని, వీటనన్నింటిని అధిగమించి విధులు నిర్వహిస్తేనే విజయం సాధించగలమన్నారు. నిస్వార్థంతో ప్రజలకు నిజమైన సేవలందిస్తే వారి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతామన్నారు. కావున, విధి నిర్వహణలో అలసత్వం వద్దని, ప్రయాస పడినా, ప్రజలకు మంచి సేవలందించి, జిల్లా పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమటింపజేయాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ దిశా నిర్దేశం చేసారు.ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందిన వారిలో విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పల నాయుడు, రాజాం రూరల్ సిఐ హెచ్.ఉపేంద్ర , గంట్యాడ ఎస్ఐ డి.సాయికృష్ణ , జామి ఎస్ఐ వై.వీర జనార్ధన్ ,బొండపల్లి ఎస్ఐ యు.మహేష్, వల్లం పూడి ఎస్ఐ ఎస్.సుదర్శన్ , ఎస్.కోట ఎస్ఐ చంద్రశేఖర్ , సంతకవిటి ఎస్ఐ ఆర్.గోపాలరావు, సిసిఎస్ ఎస్ఐ కె.లక్ష్మణరావు, సిసిఎస్ హెచ్ సి ఎం.డి.ఇమ్రాన్ ఖాన్, సిసిఎస్ హెచ్ సి డి.శంకరరావు,2వ పట్టణ పిసిలు ఎం.వాసు , కే.వి. గణేష్ , షేక్ షఫీ, ఆర్.ఎ.వలన పిసిలు ఆర్.శివరావు,బి. నర్సింగరావు , సంతకవిటి పిసిలు సిహెచ్. జగ్గు నాయుడు, పి.శివ, రాజాం పిసి ఎ.సంతోష్, మహిళా పిఎస్ పిసి వై.సురేష్ కుమార్, జామి పిసిలు ఎం.రమేష్ , జి.సింహాచలం , వల్లంపూడి పిసిలు ఎన్.కృష్ణ కిషోర్ , టి.సురేష్ , బొండపల్లి పిసి కే.అప్పారావు, ఎస్.కోట పిసిలు సిహెచ్.పవన్ కుమార్, జె.చంద్రరావు,గంట్యాడ పిసి పి.పాపినాయుడు, చీపురుపల్లి పిసిలు ఎం.వెంకట రమణ, బొంతు రాంబాబు ఉన్నారు.ఈ కార్యక్రమంలో సిఐలు ఎ.వి.లీలారావు, టి.శ్రీనివాసరావు, బి.వి.వెంకటేశ్వరరావు, ఎల్. అప్పల నాయుడు, హెచ్.ఉపేంద్ర, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా తప్పనిసరి : వైద్యాధికారి బాబ్జి



**గూడెంకొత్తవీధి , మార్చి 17 ( మనం న్యూస్ ) :** భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించాలంటే హెచ్‌పీవీ టీకా తప్పనిసరిగా తీసుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె. బాబ్జి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేన్సర్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం బాలికల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా 14 సంవత్సరాలు నిండిన బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా వేయించుకోవాలని సూచిస్తూ, ఈ టీకా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మన దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రెండవ స్థానంలో ఉందని, దీనిపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. బాలికలు, మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, కేన్సర్ గురించి భయపడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. హెచ్‌పీవీ టీకాతో పాటు అర్హులైన వారికి ధృవపత్రాలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కె. బాబ్జి, ప్రజారోగ్య నర్సు రాణి, హెల్త్ విజిటర్ రాజులమ్మ, అనుబంధ నర్సులు ఈశ్వరి, గున్నమ్మ, వరలక్ష్మి,ఆరోగ్య సేవా సిబ్బంది నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బాలికల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించి భవిష్యత్తులో కేన్సర్ నివారణకు దోహదం చేయాలని అధికారులు ఆకాంక్షించారు.


## ప్రభుత్వ బాలికల ఐటీఐలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన కలెక్టర్

**విశాఖపట్నం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** కంచరపాలెం ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఈ ల్యాబ్ ఏర్పాటుకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందించింది. ఈ నిధులతో కళాశాలలో 25 కంప్యూటర్లు, 25 కుర్చీలు ఏర్పాటు చేసి, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలతో ల్యాబ్‌ను అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటైన ఈ ల్యాబ్‌ను విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపర్చుకునేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే వేసవి శిక్షణా శిబిరాలను కూడా నిర్వహించాలని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులకు సూచించారు.

## జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల



ఎ.జస్విత. పెద్దపద్మాపురం. మెళియాపుట్టి




ఐ.దేవన్ను నందన్. అక్కరాపల్లి. హిరమండలం

**పాతపట్నం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం. దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకమైన జవహర్ నవోదయ విద్యాలయాలలో సమ్మర్ బాండ్ 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలలో పాతపట్నం నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో ఉత్తీర్ణత సాదించిన విధ్యార్థులు. పాతపట్నం మండలం. పాతపట్నం మెయిన్ ఎంపీపీ స్కూల్ నందు షేక్ సాహిద్ రాజ, తామర గ్రామం ఎంపీపీ స్కూల్ నందు వై.భావ్యశ్రీ. మెలియాపుట్టి మండలం. పెద్ద పద్మాపురం గ్రామం ఎంపీపీ స్కూల్ నందు ఎ.జశ్విత. కొత్తూరు మండలం. పరశురాంపురం గ్రామం ఎంపీపీ స్కూల్ నందు డి.జాహ్నవి, గులివిందలపేట గ్రామం ఎంపీపీ స్కూల్ నందు ఎల్.జితేంద్ర ప్రసాద్. హిరమండలం మండలం. ఆకరాపల్లి గ్రామం ఎంపీపీ స్కూల్ నందు జి.ముకుంద,ఎన్.డిల్లెస్వర రావు,ఐ.దేవన్ను నందన్,దుర్బలాపురం ఎంపీపీ స్కూల్ నందు ఎ.మయూఖ, ఎల్. ఎన్. పేట మండలం. బొర్రంపేట ఎంపీపీ స్కూల్ నందు ఎం.వేదవర్శిని,ఎం.హెతిక,జి.లిల్లి, విద్యార్థులు మంగళవారం మార్చి 17వ తేదీన విడుదలైన జవహర్ నవోదయ విద్యాలయ 6 తరగతి ప్రవేశానికై పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారని ఐదు మండలాల మండల అధికారులు తెలియజేశారు. తమ పిల్లలు ఉత్తీర్ణత సాధించినందుకు తల్లిదండ్రులు,బంధువులు,కుటుంబ సభ్యులు, తోటి స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు.

## వాటర్ వాటిల్లపై అమలు కాని నూతన ధరలు..?

**- పాత ధరలకే విక్రయాలు**

**- సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు - షాపుల్లో కానరాని ధరల పట్టికలు..?**



**డుంబ్రిగుడ, మార్చి 17 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామ రాజు జిల్లా పరిధిలో అనేకచోట్ల ఉన్న షాపుల్లో వాటర్ బాటిల్లపై నూతన ధరలు అమలు కావడం లేదు. గత కొన్ని నెలలుగా కొన్ని సరకులపై కొంత జీఎస్టీ తగ్గింది. అయితే అల్లూరి జిల్లా పరిధిలో అనేక షాపుల్లో వ్యాపారులు పాత ధరలకు విక్రయాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారు. లీటర్ వాటర్ బాటిల్ పై పాత ధర రూ.20 ఉండగా ప్రస్తుతం జీఎస్టీ కొంత ఎత్తివేయడంతో లీటర్ వాటర్ బాటిల్ పై రూ.18 ఉంది. అలాగే రెండు లీటర్ల వాటర్ బాటిల్ పై పాత ధర రూ.30 ఉండగా ప్రస్తుతం నూతన ధర రూ.27 ఉంది. ఇదిలా ఉండగా వినియోగదారులు మాత్రం లీటర్ వాటర్ బాటిల్ రూ.20 చెల్లించే వినియోగిస్తున్నారు. వ్యాపారులు లీటర్ వాటర్ బాటిల్ ధర ఇంత అని వినియోగదారులకు చెప్పకపోవడం ఒక ఎత్తు అయితే వినియోగదారులు కూడా నూతన ధర తెలుసుకోకపోవడం మరో ఎత్తు. దీంతో షాపుల నిర్వాహకులు ఇదే అదునుగా చూసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. అలాగే షాపుల్లో ధరలు పట్టికలు కూడా పెట్టకపోవడంతో వినియోగదారులకు నూతన ధరలు తెలియటం లేదు. దీంతో నూతన ధరలు ఇంత అని తెలియక పాత ధరలే చెల్లించి వినియోగిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నూతన ధరలు తెలిసేలా వినియోగదారులకు ప్రచార అవగాహన కార్యక్రమాలు చేపడితే బావుంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే అన్ని వ్యాపార దుకాణాలలో ధరల పట్టికలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## యస్సీఆర్పీసి కమిటీ నియామక జీఓ రద్దు..!! - ఐయుకేయఫ్ హర్షం

**విజయనగరం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మెన్, సభ్యుల నియామక జీఓ ఇచ్చిన ప్రభుత్వం అనేక అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో ముఖ్యమంత్రి స్పందించి వెంటనే జీఓను వెనక్కి తీసుకోవడం రాష్ట్ర చరిత్రలోనే గొప్ప విషయమని ముఖ్యమంత్రి అభినందనీయులని ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ రాష్ట్ర అద్యక్షుడు, బాలల హక్కుల రక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి మమ్ముల తిరుపతిరావు కొనియాడారు.మంగళవారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బి దగ్గర కలాం ఫౌండేషన్ కార్యాలయంలో స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ యస్సీ, యస్టీ కమీషన్ల ఛైర్మన్, సభ్యులను ప్రభుత్వమే నేరుగా నియామకం చేస్తుందని, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు మాత్రం నిబంధనలను అనుసరించి నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులను ఆహ్వానించి సంబంధిత ఎంపిక కమిటీ మౌఖిక పరీక్ష నిర్వహించి తుది జాబితాను తయారు చేసి నియామక జీఓ జారీ చేస్తారని తెలిపారు.

## కమ్యూనిటీల సాధికారత కోసం 'గూగుల్ ఉడాన్ ఇండియా ఫండ్'ప్రారంభం

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 17 :** విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ అంతటా కమ్యూనిటీ స్ఫూర్తిని పెంపొందించడానికి రూపొందించిన గూగుల్ ఉడాన్ ఇండియా ఫండ్‌ను ప్రారంభించేందుకు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ అయిన ఛేంజ్‌ఎక్స్ మరియు గూగుల్ జతకట్టాయి. ఈ ఫండ్ విశాఖపట్నంలో ఈ క్రింది రంగాలలో అధిక-ప్రభావ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆశను ఆచరణలోకి తీసుకురావడానికి అంకితం చేయబడింది:భవిష్యత్-సిద్ధంగా ఉండే కెరీర్ మార్గాలను నిర్మించడానికి ఏ వన్-ఆధారిత ల్యాబ్‌లు, వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధి మరియు డిజిటల్ అక్షరాస్యత ప్రోగ్రామ్‌లకు నిధులు సమకూర్చడం. జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం ఆన్లైన్ లో నమోదు చేసుకోవడానికి 30 ఏప్రిల్ 2026 చివరి తేదీగా ప్రకటించారు

## తాజంగి జలాశయంలో చేప పిల్లల విడుదల






**చింతపల్లి , మార్చి 17 ( మనం న్యూస్ ) :** మత్స్య సంపద పెంపుతో స్థానిక మత్స్యకారులకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మండలంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన తాజంగి జలాశయంలో మంగళవారం ఆమె చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ట్రైకార్ ద్వారా మత్స్యకారులకు పడవలు, వలలను కూడా పంపిణీ చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన, ధర్తి అభిజన జీవన గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకాలలో భాగంగా తొంభై శాతం రాయితీపై ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలను అందించిందన్నారు. చేపలు సమృద్ధిగా పెరిగితే స్థానిక మత్స్యకారులందరికీ తమ ప్రాంతంలోనే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.వలసలను నివారించాలనే లక్ష్యంతో మత్స్యకారులకు సబ్సిడీపై ఈ సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ట్రైకార్ ద్వారా అందించిన పడవలు, వలలను సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకార అధికారి డాక్టర్ పి. శ్రీనివాసరావు, మత్స్య అభివృద్ధి అధికారి జి. మురళీకృష్ణ, తాజంగి గ్రామ మత్స్య సహాయకురాలు సిహెచ్ కుమారి, వీఆర్వో సత్యవతి, సర్పంచ్ మహేశ్వరి, గిరిజన మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు రాందాసు, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు బాలయ్య పడాల్, స్థానిక మత్స్యకార సంఘం సభ్యుడు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనతా వారధిలో భాగంగా జిల్లా కలెక్టర్ కు సమస్యలపై వినతి

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 17 :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సోమవారం జరుగుతున్న జనతా వారధి ప్రజలకు ప్రభుత్వానికి వారధి కార్యక్రమం లో భాగంగా బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం ఎం ఎన్ పరశు రామ రాజు,జనతా వారధి జిల్లా కన్వీనర్ పొలిమేర శ్రీనివాస రావు,బీజేపీ నాయకులతో కలిసి విశాఖ జిల్లాలో గల పలు సమస్యల పై జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పరశు రామ రాజు మాట్లాడుతూ సింహాచలం అనుబంధ దేవాలయమైన శ్రీ కాలభైరవ స్వామి వారి దేవాలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం రోడ్డు మరియు షెల్టర్లు, త్రాగునీటి వసతి మరియు టాయిలెట్స్ వంటి వాటిని ఏర్పాటు చేయాలనీ కోరుతూ, రానున్న వసంత నవరాత్రులు, ఉగాది మరియు శ్రీరామ నవమి ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక నిధులను కేటాయించి, ఉగాది కొనుగోలు మార్కెట్ల లో ప్రజలకు తగిన సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మిడి సుజాత రాజ్, బీజేపీ పార్వతీపురం జిల్లా ఇంచార్జి ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఎస్ టి మోర్చా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆర్ ఎల్ ఎన్ మురళి మోహన్ రాజు, జనతా వారధి కో కన్వీనర్ మూల వెంకటరావు, బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ తిప్పనబోయిన కోటేశ్వర రావు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్లంకి ఎన్‌హెచ్ అండర్ పాత్ వే పనులు పూర్తి

**- గంటా చొరవతో తీరిన దశాబ్దాల కష్టం**





**ఆనందపురం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** ఆనందపురం మండలం వెల్లంకి గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ఎదురవుతున్న ప్రమాదాలకు ఎట్టకేలకు చెక్ పడింది. స్థానిక ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అండర్ పాత్ వే పనులు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో వేగవంతమై, విజయవంతంగా పూర్తయ్యాయి. గంటా శ్రీనివాస రావు ఆదేశాల మేరకు గత నెలలో తెలుగుదేశం పార్టీ నియోజవకర్గం నాయకులు చిక్కాల విజయబాబు సమక్షం లో పరిశీలించగా సమస్య పరిష్కారం చేయాలని స్థానిక నాయకులకు, అధికారులకు సూచించారు.గత కొన్ని సంవత్సరాలుగా ఈ అండర్ పాత్ పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల వెల్లంకి గ్రామ ప్రజలు హైవే దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉండేది. ప్రజల భద్రత దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వారి పర్యవేక్షణలో పనులు పూర్తయి, నేడు ఈ అండర్ పాత్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఉగాది సందర్భంగా సాధు మఠం మరియు పైడితలమ్మ తీర్థం పండుగ ఉండడం వలన కొన్ని వేల మంది ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ అండర్ పాత్ పనులు పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆనందపురం మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాకర వెంకట రమణ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా గంటా శ్రీనివాస రావు మరియు విజయ బాబు తీసుకున్న నిర్ణయం వల్ల నేడు వెల్లంకి గ్రామస్తులకు పెద్ద ఊరట లభించిందన్నారు. హైవే దాటే క్రమంలో జరిగే ప్రమాదాలకు ఈ అండర్ పాత్ ద్వారా శాశ్వత పరిష్కారం లభించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వెల్లంకి గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణ రావు తాటిశెట్టి శ్రీను, తాటిశెట్టి చిన్నారావు ,సామాజికవేత్త కాకర సురేష్ కుమార్, స్థానిక టిడిపి నాయకులు మరియు గ్రామ పెద్దలు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీనివాస్ పట్నాయక్ తో మర్యాదపూర్వక కలయిక



**ఆనందపురం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** విశాఖ జిల్లా శిష్టకరణ విభాగం అధ్యక్షుడిగా మానాపురం శ్రీనివాస్ పట్నాయక్ నియమితులైన సందర్భంగా పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా 86వ వార్డు అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు ఫ్లవర్ బొకేతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీనియర్ నాయకులు వెలుగుల పరుశురాముడు, వాడపల్లి రామచంద్ర రాజు, వార్డు ఉపాధ్యక్షులు భూపతి రాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ, దువ్వాడ కాలనీ సీనియర్ నాయకులు గౌరీ శంకర్, ఆనంద్, హరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మానాపురం శ్రీనివాస్ పట్నాయక్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో శిష్టకరణ విభాగం మరింత అభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## దివ్యాంగులకు శుభవార్త..!! నేటి నుండి ఫ్రీ బస్ సదుపాయం



**ఆనందపురం, మార్చి 17 ( మనం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దివ్యాంగులకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 18 బుధవారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో పూర్తి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 'దివ్యాంగ శక్తి' పేరుతో ప్రారంభమవుతున్న ఈ పథకం ద్వారా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చు.ఈ పథకానికి అర్హతగా కనీసం 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఈ నిర్ణయం ద్వారా వేలాది మంది దివ్యాంగులకు ఉపశమనం కలగనుందని అధికారులు తెలిపారు. రోజువారీ ప్రయాణ ఖర్చులు తగ్గడంతో పాటు విద్య, ఉపాధి, వైద్య సేవలకు చేరుకోవడం మరింత సులభం కానుంది.దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని పేర్కొన్నారు.

## డెక్కన్ కంపెనీ అధినేత కెవిఎల్‌పి రాజును సన్మానించిన రాజవరం గ్రామస్థులు



**పాయకరావుపేట, మార్చి 17 ( మనం న్యూస్ ) :**మండలంలోని రాజవరం గ్రామ శివారున వున్న డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ అధినేత లక్ష్మీపతి రాజును రాజవరం గ్రామస్థులు సన్మానించారు. కొత్త అమావాస్య సందర్భంగా మంగళవారం రాజవరం గ్రామంలో వున్న బండి మహంకాళమ్మ అమ్మవారిని దర్శించుకోవటానికి కె వి ఎల్ పి రాజు రాజవరం విచ్చేసారు. తమ గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఆయనను ఆలయ ప్రాంగణంలో శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజవరం,గజపతినగరం గ్రామస్థులు పాల్గొన్నారు.

## వెల్లంకిలో 'రైతన్న మీకోసం'



**ఆనందపురం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమం వేములవలస రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంయుక్త సంచాలకులు డాక్టర్ డి శంకరరావు, ఉప సంచాలకులు డాక్టర్ ఎం చంద్రశేఖర్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. వెల్లంకి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పశువుల సంరక్షణ, వ్యాధి నివారణ చర్యలు, గాలికుంటు వంటి వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవడం ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని తెలిపారు. అలాగే పశువుల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరమని, ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక అమ్మవారి సన్నిధిలో సిరి సహస్ర




**ఆనందపురం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** భీమునిపట్నం పరిధిలోని పి.ఎం.పాలెం ఆర్చ్ కాలనీలో కొలువై ఉన్న నూకాంబిక అమ్మవారి పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు.పోతిన ప్రసాద్ ఆహ్వానం మేరకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర మంగళవారం పండుగలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా సిరమ్మకు 6వ వార్డు ఇంచార్జి పోతిన ప్రసాద్, నూకాంబిక అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె నూకాంబిక అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి పండితుల ఆశీర్వాదం పొందారు.తదనంతరం కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని సిరమ్మ స్వయంగా భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## శ్రీరాంపురం చెక్ పోస్ట్ దగ్గర రెండు కిలోల గంజాయితో వ్యక్తి అరెస్ట్



**దేవరాపల్లి , మార్చి 17 ( మనం న్యూస్ ) :** మండలంలో శ్రీరాంపురం చెక్ పోస్ట్ వద్ద మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా జినబాడు వైపు నుండి ఒక వ్యక్తి బ్యాగ్ తో వచ్చి పోలీసులను చూసి పారిపోవడాన్నికి ప్రయత్నించగా అనుమానం కలిగి అదుపులోకి తీసుకున్నారు. బ్యాగును పరిశీలించగా రెండు కిలోల గంజాయి లభించింది అన్నారు. వీటి విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని ఎస్ఐ వి,సత్య నారాయణ తెలిపారు.

అరెస్టు అయిన నిందితుడు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం సుగాలి గ్రామానికి చెందిన వ్యక్తి భూక్య హేమంత్ కుమార్ (23)సం,లు, ఇతను వద్దనుండి ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశామన్నారు. నిందితుడు ఒడిశా రాష్ట్రం నుండి కొనుగోలు చేసి విజయవాడకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడు గతంలో 2023, 2025 స,లలో గంజాయి కేసులు నమోదై జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చినట్లు విచారణలో వెల్లడైందని అన్నారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించామన్నారు.

## చోడవరం లో స్వచ్ఛంద రక్తదానం



**చోడవరం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** మార్చి 17, చోడవరం శ్రీ నూకాంబికా కళ్యాణ మండపం నందు దివంగత సేవా తపస్వి పునీత్ రాజ్ కుమార్ 51వ జయంతి సందర్భంగా మంగళవారం అభిమాన సంఘ అధ్యక్షుడు గొలుగొండ గణేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దివంగత పునీత రాజకుమార్ జయంతిని పురస్కరించుకుని 5వ సారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు సంఘ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చోడవరం ఎలక్ట్రికల్ ఏడిఈ వై. సురేష్ కుమార్, కాళ్ల వెంకట రమణ, ఎల్ ఐ సింగంపల్లి రవికుమార్, హాజరు అయ్యారు. ఈ శిబిరంలో 71 యూనిట్స్ రక్తాన్ని సేకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘము సభ్యులు తప్పెట్ల గణేష్ కుమార్ , సాంబారి శ్రీను, పప్పు రాజు,అనిల్, యుగంధర్, దాసు, శ్రీను, పవన్, ప్రసాద్, సాయి, అధిక సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## భీమ్ పేమెంట్స్ యాప్ బ్రాండ్ అంబాసిడర్ గా క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోని




**విశాఖపట్నం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్ పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్.బి.ఎస్.ఎల్ ) ఈరోజు ప్రపంచకప్ విజేత, భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనిను భీమ్ పేమెంట్స్ యాప్, “భారత్ కా పేమెంట్స్ యాప్” కోసం బ్రాండ్ అంబాసిడర్గా నియమించినట్టు ప్రకటించింది. ఈ భాగస్వామ్యం విశ్వసనీయత, స్థిరత్వం మరియు నమ్మకానికి ప్రతీకలుగా ఉన్న రెండు పేర్లను ఒకే చోట కలిపి, తరాలకూ మరియు భూభాగాలుగా ప్రతిబింబించే విలువలను ప్రతిబింబిస్తుందని ఎన్పీసీఎల్ డైరెక్టర్ లలిత నటరాజ్ చెప్పారు. భీమ్, భారతదేశం యొక్క డిజిటల్ పేమెంట్స్ ప్రయాణంలో దశాబ్దం చేరుకోవడానికి దగ్గరగా ఉండగా, ఈ సంధి వృద్ధి యొక్క తదుపరి దశలో వ్యూహాత్మక అడుగు అని చెప్పవచ్చు, ఇది విస్తరణ, సమగ్రత మరియు దీర్ఘకాల వినియోగదారుల నమ్మకంపై దృష్టి సారిస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం విలువలు మరియు ప్రయాణంలో సహజమైన సమన్వయాన్ని ప్రతిబింబిస్తుందని, భీమ్ పేమెంట్స్ యాప్, ఎన్పీసీఐ యొక్క బలమైన మౌలిక సదుపాయంపై నిర్మించిన సురక్షిత డిజిటల్ పేమెంట్స్ అందిస్తుందన్నారు అలాగే మహేంద్ర సింగ్ ధోని తన స్థితప్రజ్ఞత, క్రమశీలత, ఒత్తిడి పరిస్థితుల్లో ప్రదర్శనకి ప్రసిద్ధి పొందారు. ఇద్దరూ బలమైన ఆధారాల నుండి భారతదేశానికి విస్తారంగా సేవలందించే దిశగా ఎదిగారని, ధోని ఒక చిన్న పట్టణం నుండి జాతీయ నాయకత్వ స్థాయికి చేరగా, భీమ్ ముందస్తు పేమెంట్స్ ఇంటర్ఫేస్ నుండి దేశవ్యాప్తంగా ఉపయోగించే ప్లాట్ఫారమ్గా అభివృద్ధి చెందింది. ఈ కారణంగా, ఈ భాగస్వామ్యం ప్రతీ ఒక్కరు ప్రతినిధించే విలువలకు సహజమైన, నమ్మదగిన విస్తరణగా నిలుస్తుందన్నారు.

# జీకేవీధిలో ఘనంగా “రైతన్న మీకోసం” కార్యక్రమం

## - రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: నేతలు



**గూడెంకొత్తవీధి , మార్చి 17 ( మనం న్యూస్ ) :** మండలంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో “రైతన్న మీకోసం” కార్యక్రమం స్థానిక కూటమి ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు ఆదాయం పెంపు, పంటల భద్రత, సాగు సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. రైతు సంక్షేమ పథకాల అమలు రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీలు ద్వారా రైతులకు ఆర్థిక భరోసా ఉచిత విద్యుత్ సరఫరా ద్వారా సాగు ఖర్చుల తగ్గింపు పంట బీమా పథకాల ద్వారా ప్రకృతి విపత్తుల నుంచి రక్షణ ఎరువులు, విత్తనాల సరఫరా సకాలంలో అందించే చర్యలు మార్కెట్ సదుపాయాల మెరుగుదల, కనీస మద్దతు ధర అమలు సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి ద్వారా నీటి అందుబాటు పెంపు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కారం చూపేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి కళ్యాణి, టిడిపి మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు, భాజపా మండల అధ్యక్షుడు కాకూరి శేఖర్, దేవరపల్లి సర్పంచ్ బుజ్జిబాబు, భాజపా మాజీ మండల అధ్యక్షులు వనపల జోగిరాజు, టిడిపి నేతలు ప్రసాద్, మొట్టడం రామకృష్ణ, టిడిపి ఉపాధ్యాయులు శ్రీనివాస్, దేవరపల్లి ఉపసర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు ముక్కలి మహేష్ రైతులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో ‘గూగుల్ ఉడాన్ ఇండియా ఫండ్’ ప్రారంభం

**విశాఖపట్నం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** గూగుల్ మరియు ఛేంజ్ఎక్స్ విశాఖపట్నంలోని కమ్యూనిటీల సాధికారత కోసం ‘గూగుల్ ఉడాన్ ఇండియా ఫండ్’ను ప్రారంభించాయి..ఈ భాగస్వామ్యం అప్స్కిల్లింగ్ (నైపుణ్యాభివృద్ధి), చిన్న వ్యాపారాల వృద్ధి మరియు పర్యావరణ స్థితిస్థాపకతపై దృష్టి సారించే కమ్యూనిటీ–నేతృత్వంలోని ప్రాజెక్టులకు మద్దతు ఇస్తుంది. ఛేంజ్ఎక్స్ (జష్ట్రుఅస్త్రవశ) భారతదేశం, మలేషియా మరియు థాయిలాండ్లోని ఎంపిక చేసిన ప్రాంతాలలో దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మార్చి 2026 విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ అంతటా కమ్యూనిటీ స్ఫూర్తిని పెంపొందించడానికి రూపొందించిన గూగుల్ ఉడాన్ ఇండియా ఫండ్ను ప్రారంభించేందుకు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ప్లాట్ఫారమ్ అయిన ఛేంజ్ఎక్స్ మరియు గూగుల్ జతకట్టాయి. ఈ ఫండ్ విశాఖపట్నంలో ఈ క్రింది రంగాలలో అధిక–ప్రభావ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆశను ఆచరణలోకి తీసుకురావడానికి అంకితం చేయబడింది: భవిష్యత్–సిద్ధంగా ఉండే కెరీర్ మార్గాలను నిర్మించడానికి AI-ఆధారిత ల్యాబ్లు, వృత్తిపరమైన నైపుణ్యాభివృద్ధి మరియు డిజిటల్ అక్షరాస్యత ప్రోగ్రామ్లకు నిధులు సమకూర్చడం. మరిన్ని వివరాలు కోసం https://www.changeX.org//in/funds/google-india ఆన్లైన్ లో నమోదు చేసుకోవడానికి 30 ఏప్రిల్ 2026 చివరి తేదీ.

# గంగాదేవి గావు పండుగ లో పాల్గొన్న గవిరెడ్డి



**అనకాపల్లి చీడికాడ , మార్చి 17 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలం దండి సురవరం గ్రామం లో మంగళవారం నిర్వహించిన శ్రీ గంగా దేవి గావు పండుగ కార్యక్రమం లో మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గరిడి దగ్గర తప్పేటగుళ్ళు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు , అనకాపల్లి జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు బర్నీ కాన బాబురావు,మండలం అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు, పిఎసిఎస్ చైర్మన్ బొబ్బాదితాతారావు,రామగోవిందా, ముత్యాల నాయుడు కూటమి నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాల కల్తీపై ప్రత్యేక తనిఖీలు లైసెన్స్ తప్పనిసరి



**ఆనందపురం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** రాజమండ్రిలో ఇటీవల వెలుగుచూసిన పాల కల్తీ వ్యవహారం నేపథ్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సంబంధిత శాఖ అధికారులు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలను పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ డి శంకరరావు, ఉప సంచాలకులు డాక్టర్ ఎం చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

ఇందులో భాగంగా ఆనందపురం మండలం వేములవలస జంక్షన్లో గల బాలాజీ స్వీట్స్ అండ్ బేకరీ లో తనిఖీలు చేపట్టారు. అలాగే పాలను శుద్ధి చేసి విక్రయిస్తున్న దుకాణాలు, పాలతో కూడినపదార్థాలు తయారు చేసే కేంద్రాలను సందర్శించి వారి వివరాలను నమోదు చేశారు. పాల నాణ్యత, నిల్వ విధానం, పరిశుభ్రత ప్రమాణాలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంయుక్త సంచాలకులు డాక్టర్ డి శంకరరావు, ఉప సంచాలకులు డాక్టర్ ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ పాలు మరియు పాల పదార్థాలను తయారు చేసి విక్రయిస్తున్న వారందరూ తప్పనిసరిగా ఆహార భద్రత లైసెన్స్ పొందాలని సూచించారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన పాలు అందించడం ప్రతి వ్యాపారి బాధ్యతగా పేర్కొన్నారు. పాలలో కల్తీకి పాల్పడే వారిపై నిరంతర తనిఖీలు కొనసాగిస్తామని, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామజిక సేవలో ఆదివాసీ గిరిజన సంఘం

## - పీపుల్స్ హెల్త్ సొసైటీ సౌజన్యం తో ఉచిత వైద్య శిబిరం




**ముంచంగిపుట్టు , మార్చి 17 ( మనం న్యూస్ ):** ఆదివాసీ ప్రజలకు సామజిక సేవ కార్యక్రమం నిర్వహణ లో ఆదివాసీ గిరిజన సంఘం ముందంజ లో ఉందని జిల్లా అధ్యక్షులు ఎన్.ధర్మన్న పడాల్,జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రా నర్సయ్య అన్నారు, మంగళవారం మాలగుమ్మిలో ఆదివాసీ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ను పీపుల్స్ హెల్త్ సొసైటీ సౌజన్యం తో ఆదివాసీ గిరిజన సంఘం,మెడికవర్ ఆసుపత్రి బృందం నిర్వహించింది.మెడికల్ క్యాంప్ లో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ ఎస్. ధర్మన్న పడాల్, జిల్లా ఉపాధ్యక్షుడు కొర్రా నర్సయ్య మాట్లాడుతూ సామాజిక సేవలో ఆదివాసీ గిరిజన సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఇప్పటికి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం లో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని, ఇప్పటికి సుమారు 5 వేల ముందుకి ఉచితంగా చికిత్స,మరియు మందులు అందించమని,దాతలు, సామజిక సేవకుల సహకారంతో ఆదివాసీ ప్రజలకు సేవ అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అందులో భాగంగానే పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వర్యంలో,ప్రజా ఆరోగ్య వేదిక ఆదివాసీ గిరిజన సంఘం సంయుక్తంగా మాలగుమ్మిలో గ్రామాల్లో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. విశాఖ పట్నం మెడికవర్ ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్య బృందం ఆదివాసీ పేద ప్రజలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి,అవసరమైన చికిత్సలు అందించారు.ఈ ప్రాంతంలో తీవ్రమైన తాగునీటి కొరత ఉండటం వల్ల ప్రజలు వాగు నీటిని వినియోగించవలసి రావడంతో టైఫాయిడ్ వంటి విష జ్వరాలు సాధారణంగా వస్తున్నాయని శ్రీ ధర్మన్న పడాల్ ఆవేదన వ్యక్తం చేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న సుమారు 160 మంది గ్రామస్తులకు పరీక్షలు చేసి,వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

కార్యక్రమంలో మెడికవర్ వైద్యం బృందం కంటి పరీక్షలు, బిపి,షుగర్ కాన్సర్, ఈసీజి టెస్ట్ లు నిర్వహించారు.. వైద్య సిబ్బంది డాక్టర్ భాగ్యరాజు, రిషి,కిరణ్ కుమార్,పుష్పగిరి,ఏం ఎస్ ఎల్ రాజు, ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎం ఎం శ్రీను, కె శ్రీను, ఆర్ దేవన్న, కె బాలన్న, నాగరాజు, చంద్రయ్య, కొండయ్య, విగ్నేష్, బి.గంగాధరం,కె శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డు సభ్యులకు కు శిక్షణా కార్యక్రమం



**దేవరాపల్లి , మార్చి 17 ( మనం న్యూస్ ) :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం స్థానిక సంస్థల అభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల పరిషత్ పరిపాలన అధికారి డివి లక్ష్మీనారాయణ అధ్యక్షతన మండలంలో గ్రామ వార్డు సభ్యులకు ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. రిసోర్స్ పర్సన్ వివిధ అభివృద్ధి ఇంటి పన్నులు ,విద్యుత్తు, శానిటేషన్,మంచినీటి సదుపాయం వంటి గ్రామంలో ఉన్న పంట భూములు ఖాళీగా వదిలేయకుండా అవసరమైన పంటలను వేసినట్లయితే దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది అని వార్డులో ఉన్న సమస్యలను పంచాయతీలో చర్చించినట్లయితే ఆ వార్డును అభివృద్ధి చేయుటకు ఉపయోగపడుతుంది.గ్రామ అభివృద్ధి చెందాలంటే వార్డు మెంబరులు ముఖ్య పాత్ర వార్డు మెంబర్గా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు మనము ఆ వార్డులో ఉన్న సమస్యలను అన్ని కూడా తీర్చుతామని ప్రమాణకారం ప్రమాణం చేస్తాం ఐదేళ్ల పాలనలో మనం మన వార్డుకు ఎంతవరకు న్యాయం చేసామని ఒకసారి మనం ఆలోచించుకోవాలని వార్డు మెంబరులు వాళ్ళు పంచాయతీకి అభివృద్ధి ఏ విధంగా చూడపడాలి అనే దానిపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుల్లి లక్ష్మీ, జెడ్పిటిసి కర్రి సత్యం, డిప్యూటీ ఎంపీడీవో మంగ వేణి మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, మండలంలో ఉన్న వార్డు మెంబర్లు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు




**పాయకరావుపేట, మార్చి 17 ( మనం న్యూస్ ) :** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేటలో మంగళవారం తెలుగుదేశం పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేశారు. పాయకరావుపేట మండలం, పట్టణ పరిధిలోని 8 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.6,44,000 చెక్కులను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, పార్టీ మండల అధ్యక్షుడు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాలుబాబు చేతుల మీదుగా ఈ చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అత్యవసర సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్న సాయం బాధితులకు పెద్ద ఊరటగా మారుతోందని చెప్పారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బొందు కాశీ విశ్వనాథ్, గూటూరు శ్రీనివాసరావు, మజ్జూరి నారాయణరావు, పెద్దిరెడ్డి శ్రీను, నామవరం సర్పంచ్ కురందాసు శివ, కట్టా శ్రీను, కుందూరు కుమార్, న్యాయవాది వెలుగుల దొరబాబు,నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు రమాకుమారి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోసంగి కాలనీలో సిఎఎస్ఓ సెర్చ్ ఆపరేషన్

## - రికార్డులు లేని మూడు బైకులు స్వాధీనం







**డుంబ్రిగుడ, మార్చి 17 ( మనం న్యూస్ ) :** సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని స్థానిక ఎస్ఐ ఎల్ సురేష్ అన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఉత్తర్వుల మేరకు మంగళవారం మండలంలోని కోసంగి కాలనీ, తుమ్మల గుడ గ్రామాల్లో స్థానిక ఎస్ఐ ఎల్ సురేష్ ఆధ్వర్యంలో సిఎఎస్ఓ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉన్న 46 కుటుంబాలను, పాత గంజాయి నేరస్థుల కుటుంబాల ఇళ్లను తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రికార్డులు లేని మూడు ద్వి చక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఎస్ఐ ఎల్ సురేష్ మాట్లాడుతూ గంజాయి రవాణా, పండించడం వంటి నేరాలు ఎవరు చేయరాదని, అటువంటి నేరాలకు సహకరించవద్దన్నారు. పాత నేరస్తులు మరల గంజాయి నేరాల్లో పాల్గొంటే వారిపై పిడి యాక్ట్ అమలు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గీతం ఐటీబీఐ ఆధ్వర్యంలో 'ఫౌండర్స్ సమిట్ - 2026'



## 70 కి పైగా స్టార్టప్ కంపెనీలు హాజరు

**భీమునిపట్నం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం (డీఎస్‌టీ) సహకారంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అమలు చేస్తున్న ఇన్‌క్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (ఐటీబీఐ) ప్రాజెక్టు ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిష్ఠాత్మకంగా "ఫౌండర్స్ సమిట్-2026" సదస్సును విజయవంతంగా నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 70 కి పైగా స్టార్టప్‌లు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించడానికి ఈ సదస్సు ఒక వేదికగా నిలిచింది. ఈ సదస్సులో స్టార్టప్‌లు సమాజంలోని వివిధ సమస్యలకు పరిష్కారాలను చూపుతూ తమ ప్రాజెక్టులను ప్రదర్శించాయి. ప్రధానంగా ఏఐ ఆధారిత వ్యవసాయం మరియు ఆక్వాకల్చర్, మహిళా భద్రత మరియు సామాజిక ప్రభావం, సైబర్ సెక్యూరిటీ మరియు హెల్త్‌కేర్ గురించి పలువురు యువత తమ స్టార్టప్ కంపెనీల ఆలోచనలను వివరించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్తలు మరియు నిపుణులతో కూడిన న్యాయ నిర్ణేతల కమిటీ యువత ఆలోచనలను సమీక్షించి స్టార్టప్‌ల ఆవిష్కరణలలో నూతనత్వం, విస్తరణ సామర్థ్యం మరియు సామాజిక ప్రభావం ఆధారంగా విజేతలను ఎంపిక చేసింది. ముఖ్యం గా రెండు ప్రధాన విభాగాల్లో ఉత్తమ ఆలోచనలను కనబరిచిన స్టార్టప్‌లకు అవార్డులు అందజేశారు. ఫార్మ్ వైద్య ఏఐ టెక్ ప్రైవేట్‌లిమిటెడ్ ప్రథమ బహుమతి సాధించగా, క్రిప్టోపిక్స్ (ఓపిసి) ప్రైవేట్‌లిమిటెడ్ ద్వితీయ బహుమతిని, జెనిత్‌జాప్ బెవరేజెస్ ప్రైవేట్‌లిమిటెడ్ తృతీయ బహుమతిని సాధించాయి. మహిళా మరియు సామాజిక విభాగంలో భారతి ఫోటాన్ ఇరిగేషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రథమ బహుమతి సాధించగా, శంకర న్యూరో డివైజెస్ ద్వితీయ బహుమతిని, సిటోస్పై ఏఐ ప్రైవేట్‌లిమిటెడ్ తృతీయ బహుమతిని సాధించాయి. ముగింపు సమావేశంలో గీతం ప్రో-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ విజేతలను అభినందించారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. స్టార్టప్‌లు కేవలం వ్యాపారాలు మాత్రమే కావని, దేశ ఆర్థిక మరియు సామాజిక మార్పుకు చోదక శక్తులని వారు కొనియాడారు. గీతం ఐటీబీఐ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ పి.భరణి చంద్ర కుమార్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ డీఎస్‌టీ మద్దతుతో నడుస్తున్న గీతం ఇన్‌క్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (ఐటీబీఐ) వర్ధమాన పారిశ్రామికవేత్తలకు మెంటార్ షిప్, సాంకేతిక సహాయం మరియు నెట్‌వర్కింగ్ సౌకర్యాలను కల్పిస్తూ స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహిస్తోందని, విశాఖపట్నాన్ని ఒక ప్రీమియర్ స్టార్టప్ హబ్‌గా మార్చడానికి గీతం ఐటీబీఐ కట్టుబడి ఉందన్నారు. ఇంక్యుబేషన్ మద్దతు, మెంటార్‌షిప్ మరియు నిధుల సౌకర్యాల గురించి ఆయన వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు మాట్లాడుతూ విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో నిరంతర మార్గదర్శకత్వం అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ కంపెనీల ప్రతినిధు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై మృతి చెందిన బలరాం కుటుంబాన్ని ఆదుకోవాలి



- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ

**డుంబ్రిగుడ,, మార్చి 17 ( మనం న్యూస్ ) :** విద్యుత్ షాక్ గురై మృతి చెందిన కిల్లో బలరాం కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి నష్టపరిహారం చెల్లించాలని నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని గుంట గన్నెల పంచాయతీ పిత్తగుడ గ్రామానికి చెందిన కిల్లో బలరాం సోమవారం మధ్యాహ్నం తాను సొంతంగా వేసుకున్న మిరియాల తోటలో మిరియాలు తీసే క్రమంలో నిచ్చెన అనుకోకుండా విద్యుత్ తీగలపై తగిలి విద్యుత్ షాక్ గురై మృతి చెందారని చెప్పారు. బలరాం కు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. మృతి చెందిన బలరాం కుటుంబానికి తక్షణమే ప్రభుత్వం స్పందించి రూ.10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ధనేశ్వరరావు, పరుశురాం, దామోదర్, బైరాగి, గోపి, విశ్వనాథం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పోలీసుల అవగాహన కార్యక్రమాలు, యువతకు వాలీబాల్ కిట్ల పంపిణీ





**జి.మాడుగుల, మార్చి 17 ( మనం న్యూస్ ) :** మండలంలోని కిల్లంకోట పంచాయతీ పరిధిలోని చింతగొప్పు, రాసరాయి, చిలకపనస గ్రామాలను ఎస్సై సాయిరాం పడాల్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, ఏపీఎస్పీ బృందం సందర్శించింది. గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయి దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు, మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా యువతకు 4 వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడటానికి ప్రజల సహకారం అవసరమని ఎస్సై సాయిరాం పడాల్ సూచించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మూలపేట పోర్టుకు మహర్దశ.. అడ్డంకులు తొలగించిన కేంద్రం

- హర్షం వ్యక్తం చేసిన గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- 385.24 ఎకరాల ఉప్పు భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగింత



**సంతబొమ్మాళి, మార్చి 17 ( మనం న్యూస్ ) :** శ్రీకాకుళం జిల్లా ముఖచిత్రాన్ని మార్చబోయే మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణంలో అత్యంత కీలకమైన అడ్డంకి తొలగిపోయిందని రాష్ట్ర వ్యవసాయ, శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. నౌపాడ పరిధిలోని 385.24 ఎకరాల ఉప్పు భూములను ఏపీ మేరీటైం బోర్డుకు 99 ఏళ్ల లీజు ప్రాతిపదికన అప్పగిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేయడం శుభపరిణామమని ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నిరంతర చొరవ, వివిధ శాఖలతో జరిపిన సమన్వయ పర్యవేక్షణ వల్లే ఈ కీలక సమస్యకు పరిష్కారం లభించిందని, ఉగాది పర్వదినానికి ముందే జిల్లా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించిందని కొనియాడారు. ఈ భూముల బదలాయింపుతో పోర్టు నిర్మాణ పనులు ఇకపై శరవేగంగా సాగుతాయని మంత్రి అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా జాతీయ రహదారి నుంచి పోర్టును అనుసంధానించే 330 అడుగుల విశాల రహదారుల నిర్మాణానికి ఈ 385 ఎకరాలు ఎంతో కీలకమని, ఇప్పుడు ఆ మార్గం సుగమం కావడంతో మౌలిక వసతుల కల్పన వేగవంతం అవుతుందని వివరించారు. భవిష్యత్తులో ఎగుమతి, దిగుమతులకు అవసరమైన అంతర్జాతీయ స్థాయి సదుపాయాల కల్పనతో పాటు, సుమారు 280 ఎకరాల మేర పోర్టు విస్తరణకు కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని, దీనివల్ల నిర్మాణ క్రమంలో ఉన్న ప్రధాన అడ్డంకి శాశ్వతంగా తొలగిపోయిందని ఆయన స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పూర్తిపై ప్రత్యేక దృష్టి సారించామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో రికార్డు సమయంలో మూలపేట పోర్టును అందుబాటులోకి తెస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ గ్రీన్ ఫీల్డ్ పోర్టు పూర్తయితే ఉత్తరాంధ్ర ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మారుతుందని, తద్వారా వేలమంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించి జిల్లా నుంచి వలసలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజిన్ కృషితో శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలుపుతామని అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# రైతాంగం సమస్యలు తక్షణమే పరిష్కరించాలి - ఏ.పి. రైతు సంఘం




**చోడవరం , మార్చి 17 ( మనం న్యూస్ ) :** రైతాంగం సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. వి. నాయుడు డిమాండ్ చేశారు. చోడవరం వాకర్ క్లబ్ లో మంగళ వారం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ వి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ రైతు సంఘం మండల మహాసభలో జిల్లా కోశాధికారి గండి నాయన బాబు మాట్లాడుతూ గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతులు, కార్మికులుకు బకాయిలు 34 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కార్మికుల బకాయిలు సంవత్సరం అయినా నేటివరకు చెల్లించకపోవడం దుర్మార్గమని, బకాయిల కోసం గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వద్ద 22 రోజులపాటు నిరాహార దీక్షలను స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఇచ్చిన హామీలతో విరమించారని, ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరక పోవడం విచారకరమన్నారు. నేటికైనా రైతులు, కార్మికులు బకాయిలు తక్షణమే చెల్లించాలని,... ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి చొరవ తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆధునికరణకు 100 కోట్లు నిధులు కేటాయించాలని, రైతులకు కార్మికులకు న్యాయం జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఎం. పి సీఎం రమేష్, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఆధునికరిస్తామని, పూర్వవైభం తీసుకొస్తామని చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే మరిచారా అని,....హామీలు తక్షణమే అమలు చేయాలని కూటమి ప్రభుత్వం గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రైతులు కార్మికులు చెల్లించవలసిన బకాయిలు 34 కోట్ల రూపాయలు తక్షణమే చెల్లించాలని, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ రైతాంగం సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి చట్టం రద్దు చేయాలని, పాత చట్టాన్ని కొనసాగించాలని, 200 రోజులు పని రోజులు, వేతనం 600 రూపాయలు ఇవ్వాలని, రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర అమలకు పార్లమెంట్లో మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని 2013 భూ సేకరణచట్టాన్ని అమలు చేయాలని, బలవంత భూసేకరణ ఆపాలనే డిమాండ్లతో మహాసభ లో తీర్మానం చేశారు. రైతు సంఘం మండల నూతన కమిటీ మండల అధ్యక్షులు గంగేశ్వర్ రావు, కార్య దర్శి ఎస్వి నాయుడు, సహాయ కార్యదర్శి బి దేవుళ్ళు, ఉపాధ్యక్షులు తాతారావు, గౌరవ అధ్యక్షులు మల్ల కోటేశ్వర రావు, కమిటీ సభ్యులు గా సిహెచ్ వెంకట అప్పారావు, తనకాల జగన్, బోను అప్పల నాయుడు, సరగడం అప్పారావు, పీలా రామ నాయుడులను ఎన్నుకున్నారు.

# ఆదర్శ మహిళ కల్పన చావ్లా



**భీమునిపట్నం, మార్చి 17 ( మనం న్యూస్ ) :** మిషన్ గ్రీన్ భీమిలి మరియు ఫ్రెండ్స్ అసోసియేషన్ భీమిలి (ఫాట్) ఆధ్వర్యంలో భారతీయ తొలి మహిళా వ్యోమగామి కల్పన చావ్లా జయంతి కార్యక్రమాన్ని మహాలక్ష్మీపురం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ గ్రీన్ భీమిలి ట్రస్టు ప్రతినిధి గుల్లల వెంకటేష్ మాట్లాడుతూ కల్పన చావ్లా భారతదేశపు మొదటి మహిళా వ్యోమగామిగా, అంతరిక్షంలో ముప్పై ఒక్క రోజులు పరిశోధనలు చేశారని అన్నారు. ఏరోనాటికల్ ఇంజనీరింగ్ లో పి హెచ్ డి చేసిన ఆమె, 1997 వ సంవత్సరంలో భూమి చుట్టూ 252 సార్లు పరిభ్రమణ చేసి సుమారు 104 లక్షల మైళ్ల ప్రయాణం చేశారని చెప్పారు. దురదృష్టవశాత్తూ 2003 వ సంవత్సరంలో అంతరిక్షంలో మరిన్ని పరిశోధనలు పూర్తి చేసుకుని తిరిగి వస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఆమె మరణించారని, అయితే చిన్న వయసులోనే అంతరిక్ష పరిశోధనలు చేసిన ఆమె ఎందరికో స్ఫూర్తి అని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా జనకవి అయినాడ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ మూలాలలోనే శాస్త్ర సాంకేతికత ఉందని, మన వేదాలలో పొందు పరచిన గొప్ప విషయాలను మిగిలిన దేశాల వాళ్ళు వాడుకుని, అదంతా తమ గొప్పతనమే అనడం ఆశ్చర్యకరమని అన్నారు. మన దేశంలో అమ్మాయిలంతా కల్పన చావ్లా లాంటి వీరవనితలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ సన్నీ, ముసునూరి సూర్య శ్రీనివాస్, మమ్మిడిశెట్టి ఆదిత్య, యరబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధలు తాళలేక వ్యక్తి ఆత్మహత్య





**చోడవరం , మార్చి 17 ( మనం న్యూస్ ) :** మార్చి 17 చోడవరం గండి కాలనీకి చెందిన గండి మహేశ్వరరావు(60) అనే అసామీ గత అర్ధ రాత్రి బాత్రూం అని ఇంటి నుండి బయటకు వెళ్లినట్లు, మంగళవారం ఉదయం పాత చెరువు నీటిలో చనిపోయినట్లు స్థానికులు గుర్తించి మృతుని భార్యకు తెలియ చేశారని పోలీసులు తెలిపారు. దీనిపై మృతుని భార్య తెలియజేసిన వివరాల ప్రకారం .... మృతుడు తనకు ఉన్న అప్పుల బాధలు భరించలేక, నిన్న రాత్రి పాత చెరువులో దూకి చనిపోయి నట్లుగా మృతుని భార్య గండి శైలజ చోడవరం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ బి. జోగారావు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్, ఎంపీటీసీలు



**ముంచంగిపుట్టు , మార్చి 17 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, బాబుసాల పంచాయితీ, మొండిగుమ్మ గ్రామంలో సుమారు 80 లక్షల రూపాయలతో 600 మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీనిలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ మఠం బంగారమ్మ, ఎంపిటిసి మినుములు పార్వతమ్మ, యువ నేత మఠం రాజేంద్రప్రసాద్ మంగళవారం కొబ్బరికాయలు కొట్టి బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 ఏళ్ల గడిచిన తమ పంచాయితీలో పలు గ్రామాల్లో రహదారి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారనీ, ప్రజలు అనారోగ్యం గురైనప్పుడు రహదారి సమస్యతో 108 రాక, వైద్య సేవల కొరకు మండల కేంద్రానికి వెళ్లాలన్న తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొనే వారన్నారు. తప్పని పరిస్థితుల్లో డోలి మోతలు, గుర్రాలు మాత్రమే ప్రజలకు దిక్కుగా ఉండేవన్నారు. తాము సర్పంచ్ ఎంపీటీసీలుగా గెలుపొందిన తరువాత మొండిగుమ్మతో పాటు పంచాయతీ పరిధిలో పలు గ్రామాలకు రహదారి కల్పనకు పలుదపాలుగా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నేడు మొండిగుమ్మతోపాటు, పంచాయతీలో పలు గ్రామాల్లో రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. 36 కుటుంబాలుగా సుమారు 150 మంది జనాభా కలిగిన మొండిగుమ్మలో సుమారు 80 లక్షల రూపాయలతో 600 మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నేపథ్యంలోనే నేడు మొండిగుమ్మలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించమన్నారు. తమ హయాంలో పంచాయతీలో రహదారి నిర్మాణాలు జరుగుతుండడం పట్ల సర్పంచ్ ఎంపీటీసీలు ఆనందం వ్యక్తం చేశారు. పంచాయతీలో పలు గ్రామాల్లో కూడా త్వరలోనే రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయుటకు కృషి చేస్తామన్నారు. మొండిగుమ్మలో రహదారి నిర్మాణం చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, ఎంపీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత మినుముల అప్పారావు, గ్రామస్తులు నరేష్, చలపతి, నీలకంఠం, ధనుర్బాయ్ సత్య రావు, ముంగురాజు, సువర్ణ, సుజాత, నీలమ్మ పాల్గొన్నారు.


## ఫ్లాష్...ఫ్లాష్

# రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన ఎస్సై



**రాజవొమ్మంగి , మార్చి 17 ( మనం న్యూస్ ) :** రాజవొమ్మంగి ఎస్సై శివ కుమార్ రూ.15వేలు లంచం తీసుకుంటుండగా 19410560 ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డిఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. గతంలో వైసీపీ నేత వెంకటేశ్వరరాజుపై నలుగురు దాడి చేయడంతో వారిలో ముగ్గురును అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపారు. పరారీలో ఉన్న వ్యక్తికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు, రౌడీ షీట్ వేయ కుండా ఎస్సై గతంలో రూ. 25 వేలు తీసుకున్నారు. మంగళవారం రూ.15 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.





# జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా క్రెడిట్, నాన్- క్రెడిట్ రుణాలు ఇచ్చేందుకు నిధులు సిద్ధం.. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు కోన తాతారావు

**చోడవరం , మార్చి 17 ( మనం న్యూస్ ) :** మార్చి 17, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా క్రెడిట్, నాన్ – క్రెడిట్ రుణాలు విరివిగా అందజేసేందుకు నిధులు సిద్ధమని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డిసిసిబి అధ్యక్షుడు కోన తాతారావు తెలిపారు. మండలంలోని ది. లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, దామునాపల్లిలో గల సహకార బ్యాంకుకు మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ అధ్యక్షుడు పాతాళం సంగమేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభ్యులు, రైతాంగంతో సమావేశమయి మాట్లాడుతూ డ్వాక్రా రుణాలు పొందిన వారికి వాణిజ్య బ్యాంకుల కంటే తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలియజేశారు. హౌసింగ్ లోన్, ఆస్తి తనఖా రుణాలు, ఐదుగురు లేదా ఎక్కువగా గల జె. ఎల్.జి రైతు గ్రూపులు కు, వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు రుణాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. సహకార సంఘ సభ్యులు రైతాంగం ఉద్యోగులు ఎవరికైనా సరే నిబంధనలను అనుసరించి రుణాలు అందించేందుకు సహకార బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పి.ఎ.సి.ఎస్.కు త్రాగునీటి బోరు, వాష్ రూమ్ ఫ్లోరింగ్ నిర్మాణం తదితర పనులకు సిడిఎఫ్, సిజిఎఫ్ నుండి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఎం.వి.వి కిషోర్, పాలకవర్గ సభ్యులు పండూరు సత్యనారాయణ, నీలం శంకర్రావు, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ సిరిసిల్ల సత్యారావు దామునాపల్లి మాజీ సర్పంచ్ పాతాళం శ్రీను, విశాఖ డైరీ మాజీ చైర్మన్ పాతాళం సత్యారావు, ఎంపీటీసీలు వీరన్న, త్రిమూర్తులు, కడిమి అప్పారావు, బ్రాంచ్ మేనేజర్, సీఈవో సత్యనారాయణ, సంఘ సభ్యులు, రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

# దువ్వాడ ట్రాఫిక్ పోలీసులకు బీట్ పాయింట్ పుస్తకాలు అందజేసిన గణేష్ వంగూరి



**దువ్వాడ, మార్చి 17 ( మనం న్యూస్ ) :** ఉదయ జ్యోతి ఎడిటర్ గణేష్ వంగూరి ఆధ్వర్యంలో దువ్వాడ ట్రాఫిక్ సిఐ వెంకటరావు వారి సిబ్బందికి ట్రాఫిక్ బీట్ పాయింట్ పుస్తకాలు అంద జేశారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరావు మాట్లాడుతూ ఉ దయజ్యోతి యాజమాన్యం కరోనాటైములో పోలీస్ వారికి మీ రక్షణ మా బాధ్యత ఫ్లెక్స్ బ్యానర్స్, చేయడమే కాకుండా సేవా భావంతో ముందుకు వచ్చి మా సిబ్బందికి బీట్ పాయింట్ పుస్తకాలు పంపిణీ చేశారు వారికి మా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలని, ఈ పుస్తకాలు మా సిబ్బంది వారి పాయింట్ దగ్గర జరిగే కార్యక్రమాలు ఆ బుక్ లో రాస్తారని, ఈ బుక్ మా సిబ్బందికి చాలా ఉపయోగపడుతుందని సిఐ వెంకటరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివ ఉ దయజ్యోతి సిబ్బంది, పాల్గొన్నారు

# గర్భ సంచి ముఖద్వారా కేన్సర్ నివారణకు చర్యలు



**అనంతగిరి , మార్చి 17 ( మనం న్యూస్ ) :** మహిళలకు వచ్చే గర్భసంచి ముఖద్వారా కేన్సర్ వ్యాధి రాకుండా నివారణకుగాను ముందుస్తు చర్యగా మండలంలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో భీంపోలు గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల 8 మంది 14 సం భాలికలకు మంగళవారం పి హెచ్సి లో వైద్యాబృందం హెచ్ పి వి టీకాలు వేసినట్టు హెచ్ వి లక్ష్మి విలేకరులకు తెలిపారు ఈ కార్యక్రమంనిద్దేశించి వారు మాట్లాడుతూ ఈ వ్యాధి చాపకింద నీరుల వ్యాపిస్తుందని మహిళలు ఈ గర్భసంచి ముఖద్వారా కేన్సర్ బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారని నివారణకు 14సం.రాలు పైబడిన బాలికలు ముందుస్తూ నివారణ చర్య నిమిత్తం హెచ్ పి వి టీకాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనకు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలి



**పాయకరావుపేట, మార్చి 17 ( మనం న్యూస్ ) :** నక్కపల్లి మండలంలో ఈ నెల 23 న జరగనున్న ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం కూటమి నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో మంగళవారం భాగంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, పార్టీ మండల అధ్యక్షులు చించలపు పద్దు, టౌన్ ప్రెసిడెంట్ యాళ్ళ వరగహాబాబు, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ మాట్లాడుతూ... రాష్ట్ర హోం మంత్రి అనిత సమర్ధ నాయకత్వంలో ఈ కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుందని తెలిపారు. అభివృద్ధి పట్ల ఆమెకు ఉన్న నిబద్ధత, సామర్థ్యం వల్లే ఈ స్థాయి ప్రాజెక్టు పాయకరావుపేట ప్రాంతానికి రావడం సాధ్యమైందని కొనియాడారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తదితర ప్రముఖులు హాజరుకానుండటంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. అభివృద్ధి దిశగా పాయకరావుపేటను ముందుకు తీసుకెళ్లాలన్న లక్ష్యంతో మంత్రి అనిత కృషి చేస్తూ ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త, నాయకుడు, ప్రజా ప్రతినిధులు స్వచ్ఛందంగా పాల్గొని ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ఈ స్టీల్ ప్లాంట్ స్థాపనతో ప్రాంతీయ అభివృద్ధి వేగవంతమై యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొందు కాశీ విశ్వనాధ్, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీనివాసరావు, జూరెడ్డి ప్రసాద్, పెద్దిరెడ్డి శ్రీను, చింతకాయల రాంబాబు, వంకా రమణ, కీర్తి సీతారాం, జనసేన నాయకులు, యగదాసు నానాజీ, ఆచంట దొర, జగ్గన్న దొర, బిజెపి నాయకుల, మహిళా నాయకులు,మలపరెడ్డిరమాకుమారి, నారపరెడ్డి పద్మా, గీసాల పద్మ, దేవాది మంగాదేవి, శ్రీ దేవి, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, గుల్ల నాగరాజు, జి భాస్కర్ చౌదరి, మంజులూరు దుర్గాప్రసాద్,కుందూరు కుమార్ పాల్గొన్నారు.

## అల్లూరి పార్క్ ప్రారంభించిన మంత్రి నారాయణ,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా

- గాజువాక కాలుష్యం పై పల్లా ఉక్కుపాదం
- డంపింగ్ యార్డ్ రహిత గాజువాక దిశగా అడుగులు
- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా





**ఒకటి తరువాయి** **విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) మార్చి 17 :** గాజువాకలో మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ పర్యటన సందర్భంగా, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 76వ వార్డు ఏపీ హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.10 కోట్లతో నిర్మించిన అల్లూరి సీతారామరాజు పార్కును ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన పల్లా శ్రీనివాసరావు, గాజువాకలో కాలుష్య సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. గాజువాకను పూర్తిగా డంపింగ్ యార్డ్ రహిత ప్రాంతంగా మార్చి 'పొల్యూషన్ ఫ్రీ గాజువాక'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడించారు. మంత్రి పి. నారాయణ గారి పనితీరును పల్లా ప్రశంసించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ వ్యవస్థను పునరుద్ధరించి, నగరాభివృద్ధికి వేగం తీసుకొస్తున్న మంత్రి నారాయణ కృషి అభినందనీయమన్నారు. తాగునీరు, డ్రైనేజీ, మౌలిక వసతుల అభివృద్ధిలో ఆయన చూపుతున్న చొరవ వల్లే నగరాలు కొత్త రూపం దాలుస్తున్నాయని కొనియాడారు. గాజువాక అభివృద్ధికి కూడా మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి ఉండటం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పల్లా తెలిపారు.

### కాలుష్యంపై కఠిన చర్యలు

గాజువాక, అగనంపూడి, పెందుర్తి ప్రాంతాల నుంచి రోజుకు సుమారు 450 టన్నుల ఘన వ్యర్థాలు డంపింగ్ యార్డ్‌కు చేరుతున్నాయని పల్లా తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఆధునిక విధానాలను అమలు చేస్తున్నామని చెప్పారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కంపాక్టర్లు ఏర్పాటు చేసి, ఒక్కో కంపాక్టర్ ద్వారా సుమారు 33 టన్నుల వ్యర్థాలను నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లు ఏర్పాటు చేసి చెత్త నిల్వ లేకుండా వెంటనే తరలించే విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. "డంపింగ్ యార్డ్ లేకుండా గాజువాకను తీర్చిదిద్దుతాం" అని పల్లా స్పష్టం చేశారు. ఇప్పటికే ఉన్న 8 ఎంఎస్ కంటైనర్లను 30కి పెంచి, చెత్త నిల్వ లేకుండా నిరంతరంగా తరలించేలా ప్రణాళికలురూపొందిస్తున్నామని చెప్పారు. 76వ వార్డు రామచంద్రనగర్ డంపింగ్ యార్డ్‌ను సందర్శించి స్థానికులతో మాట్లాడిన పల్లా, సమస్యను త్వరలోనే పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

### కూటమి ప్రభుత్వ అభివృద్ధి దిశ

రాష్ట్రాన్ని 'మిషన్ వరల్డ్'గా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పల్లా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి కోసం రూ.15 వేల కోట్లతో ప్రాజెక్టులు చేపడుతున్నామని, డ్రైనేజీ పనులకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ.4 వేల కోట్లు కేటాయించి మున్సిపాలిటీల్లో తాగునీరు, డ్రైనేజీ, స్ట్రీట్ లైటింగ్ పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. గాజువాకలోనే రూ.223 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 74వ వార్డు దయాల్ నగర్ కొండను హిల్ టాప్ పార్క్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

### మున్సిపల్ నిధుల వినియోగంలో పారదర్శకత

గత వైసీపీ ప్రభుత్వం మున్సిపల్ నిధులను దారి మళ్లించి అభివృద్ధిని అడ్డుకుందని పల్లా విమర్శించారు. ఏప్రిల్ 1 నుంచి ప్రతి మున్సిపాలిటీ నిధులను అదే మున్సిపాలిటీలో ఖర్చు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రజలు చెల్లించిన పన్నులు ప్రజల అభివృద్ధికే వినియోగించేలా గ్రీన్ ఛానల్ విధానం అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు, పక్కా డ్రైనేజీ వ్యవస్థలు, వీధి దీపాలు, మెరుగైన రహదారులు కల్పించడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని పల్లా తెలిపారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుపై కూడాకేంద్రంతో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు,అధికారులు, కూటమినాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైతన్న వద్దకే ప్రభుత్వం..లాభసాటి వ్యవసాయమే లక్ష్యం

**ఒకటి తరువాయి** **అమరావతి / ఎన్టీఆర్ జిల్లా ( మనం రీజనల్ బ్యూరో ) మార్చి 17 :** రాష్ట్రంలోని ప్రతి రైతు వద్దకే ప్రభుత్వం వెళ్లి లాభసాటి వ్యవసాయం దిశగా మార్గనిర్దేశం చేయడమే లక్ష్యంగా "రైతన్న.. మీకోసం" కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. స్థానిక రైతులతో కలిసి గ్రామంలో తిరుగుతూ కరపత్రాలను రైతులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతన్నా మీకోసం" కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, 62 శాతం జనాభా వ్యవసాయ,అనుబంధ రంగాలపై ఆధారపడిన రాష్ట్రంలో రైతును "రాజు"గా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు రైతులకు మద్దతుగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యక్షంగా కలుసుకుని క్షేత్రస్థాయిలో లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలో అవగాహన కల్పించడంతో పాటు ప్రతి రైతు సేవా కేంద్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అక్కడ సాగులో ఉన్న పంటలు, రైతుల వివరాలను సేకరిస్తామని చెప్పారు. అంతర్జాతీయ, జాతీయ మార్కెట్ ధరలను దృష్టిలో పెట్టుకుని ఏ ప్రాంతంలో ఏ పంటలు సాగు చేయాలో ముందుగానే సూచనలు అందజేస్తామని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల అభివృద్ధి కోసం ఐదు ప్రధాన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోని రిజర్వాయర్లలో సుమారు 80 శాతం నీటి నిల్వలు ఉన్నాయని, కాలువల మరమ్మతులు పూర్తి చేసి సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మార్కెట్‌లో అధిక ధరలు లభించే పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుతో పాటు మండవల్లిలో నిర్వహిస్తున్న కార్యక్రమాల ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ధరలు పడిపోయినప్పుడు పొగాకు, మామిడి, కోకో, టమోటా, ఉల్లి రైతులకు 588 కోట్ల రూపాయలు ఖర్చుచేసి సుమారు లక్ష మంది రైతులను ప్రభుత్వం ఆదుకుందని, రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. గల్ఫ్ లో యుద్ధం కారణంగా ఎగుమతి పంటలైన కొబ్బరి, మొక్కజొన్న, అరటి, వంటి పంటల ధరలు తగ్గాయని వాటి విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను, మార్కట్లను ఆన్వేషించి రైతులను ఆదుకుంటుందని పేర్కొన్నారు. వ్యవసాయానికి అవసరమైన పలు ఇన్ పుట్ పరికరాల దిగుమతిలో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాటిని కూడా అధిగమించి రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.20,000 ఆర్థిక సహాయాన్ని మూడు విడతల్లో జమ చేసామని, సీఎం చంద్రబాబు బటన్ నొక్కిన గంటలోనే 99.75 శాతం మంది రైతుల ఖాతాల్లో నగదు జమ అయిందని తెలిపారు. మే 15 నుంచే ఖరీఫ్ సీజన్ ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, రిజర్వాయర్లలో నీరు ఉన్న నేపథ్యంలో రెండు నెలల ముందుగానే సాగు మొదలుపెడితే అకాల వర్షాల నుంచి పంటలను కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు. ఈ నెల 25న ముఖ్యమంత్రి ఒక సచివాలయాన్ని సందర్శించి "రైతన్న.. మీకోసం" కార్యక్రమాన్ని ముగిస్తారని మంత్రి తెలిపారు. రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తూ నీటి వినియోగాన్ని తగ్గించే చర్యలు చేపడుతున్నామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. పట్టిసీమ ప్రాజెక్ట్‌పై గతంలో విమర్శలు చేసిన వారు ఇప్పుడు దాని గొప్పతనాన్ని గుర్తిస్తున్నారని అన్నారు. మారుతున్న ఆహార అలవాట్లు, మార్కెట్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల వైవిధ్యీకరణ (డైవర్సిఫికేషన్) వైపు వెళ్లాలని సూచించారు. ఏలూరు ప్రాంతంలో పామాయిల్ సాగుతో రైతులు ఎకరాకు మంచి లాభాలు పొందుతున్నారని, కోకో, మిరియాల వంటి పంటల సాగు కూడా విస్తరిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ కంటే ఎక్కువ ధర పామాయిల్‌కు రాష్ట్రంలో లభిస్తోందని చెప్పారు.గత ఐదేళ్లలో వ్యవసాయ శాఖను నిర్లక్ష్యం చేశారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో , ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో వ్యవసాయ రంగాన్ని తిరిగి బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. వ్యవసాయంలో సాంకేతికత వినియోగంతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నూజివీడు ప్రాంతంలో మామిడి పంటకు కవర్లు సబ్సిడీతో అందిస్తున్నామని చెప్పారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు కూడా మార్పు తీసుకురావాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతలను ఎదుర్కొనే విధంగా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రైతులు పనిచేస్తే వ్యవసాయం మరింత లాభసాటిగా మారుతుందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విమర్శలు చేయడం తప్ప వైసీపీకి మరే పని లేదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మైలవలం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, రైతులు, ఎన్డీయే కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

## నూకాలమ్మ అమ్మవారి కొత్త అమావాస్య జాతర

**ఒకటి తరువాయి** **అనకాపల్లి ( మనం న్యూస్ మార్చి 17) :** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన అనకాపల్లి నూకాంబిక అమ్మవారి 'కొత్త అమావాస్య' జాతర నెల రోజుల పాటు జరగనున్న నేపథ్యంలో, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. మంగళవారం ఆయన ఆలయ పరిసరాలను సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. భక్తులు క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చినప్పుడు వడదెబ్బకు గురికాకుండా నీడ (షెడ్లు), చల్లని మంచినీరు, మరియు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తులో ఉన్న పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు తోపులాటలు జరగకుండా చూడాలి. ముఖ్యంగా మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల సున్నితంగా వ్యవహరిస్తూ వారికి తగిన సహకారం అందించాలనీ.జాతర నెల రోజుల పాటు పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను మళ్లించడం జరిగిందనీ. పార్కింగ్ స్థలాల వద్ద సిబ్బంది నిరంతరం నిఘా ఉంచాలన్నారు. జనసందోహంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటివి జరగకుండా సాదా సీదా దుస్తుల్లో నిఘా బృందాలను ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. భారీ విద్యుత్ దీపాలంకరణ మరియు స్టేజ్ ప్రోగ్రాముల వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా



ముందస్తుగా అగ్నిమాపక యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేలాదిగా తరలివచ్చే భక్తులు పోలీసు వారికి సహకరించాలి. ఎండ తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే దగ్గరలోని పోలీసు సిబ్బందిని సంప్రదించాలన్నారు.?ఈ సమీక్షలో సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఆలయ చైర్మన్ పీలా నాగ శ్రీను, ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కుమార్, వెంకట నారాయణ, ఎస్సై సంతోష్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.